# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 FEBRUARY | NO. 03


## THE HOLY BIBLE

**Please memorize this portion**

సామెతలు 21:22-31

22. జ్ఞానియైన యొకడు పరాక్రమశాలుల పట్టణ ప్రాకార మెక్కును అట్టివాడు దానికి ఆశ్రయ-మైన కోటను పడగొట్టును.

23. నోటిని నాలుకను భద్రము చేసికొనువాడు శ్రమలనుండి తన ప్రాణమును కాపాడు-కొనును.

24. అహంకారియైన గర్విష్ఠునికి అపహాసకుడని పేరు అట్టివాడు అమితగర్వముతో ప్రవ-ర్తించును.

25. సోమరివాని చేతులు పనిచేయనొల్లవు వాని యిచ్ఛ వాని చంపును.

26. దినమెల్ల ఆశలు పుట్టుచుండును నీతి-మంతుడు వెనుకతీయక ఇచ్చుచుండును.

27. భక్తిహీనులు అర్పించు బలులు హేయములు దురాలోచనతో అర్పించినయెడల అవి మరి హేయములు.

28. కూటసాక్షి నశించును విని మాటలాడువాడు సత్యము పలుకును.

29. భక్తిహీనుడు తన ముఖమును మాడ్చుకొనును యథార్థవంతుడు తన ప్రవర్తనను చక్క పరచుకొనును.

30. యెహోవాకు విరోధమైన జ్ఞానమైనను వివేచనయైనను ఆలోచనయైనను నిలువదు.

31. యుద్ధ దినమునకు గుఱ్ఱములను ఆయత్త-పరచుటకద్దు గాని రక్షణ యెహోవా ఆ దీనము.

## విజయము సాధించుటకు పరుగెత్తుము!

**RUN TO WIN!**

గౌరవనీయురాలైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి



1986వ సంవత్సరములో ఆసియన్ గేమ్స్ మరియు 800 మీటర్ల ఫైనల్ షియోల్ నందు జరగబోవుచున్నది. (అప్పుడు మీరు పుట్టి యుండక పోయి ఉండవచ్చు కాబోలు). దేశము మొత్తము దాని సీటు అంచున ఉన్నది, షిని అబ్రాహాముచేత (భారతదేశములోని అత్యుత్తమ క్రీడాకారులలో ఒకరు) నరాలు తెగిపోయే ఉత్కంఠతో ముగింపులో ఉన్న ఆటను ఎంతో ఆసక్తితో ఎదురుచూచు చున్నారు. ఆమె గోల్డ్ మెడల్ సాధిస్తుందని ప్రజలు ఆమెపై ఉంచిన ఆశలు పెరిగాయి.

షిని ఎప్పుడైతే ముగింపు గీతను మొదట దాటుతుందో, అప్పుడు ప్రతి భారతీయుడు ఎంతగానో గర్వపడ్డాడు మరియు ఆనందించాడు ఇది వర్ణించలేనిది. దేశమంతట ప్రతి ఇంటినుండి ఆనందోత్సవాలు ప్రతిధ్వనించాయి. ఏది ఏమైనా, ఆనందము కొంత కాలమే ఉండెను. కొన్ని క్షణముల తరువాత, షిని అతి త్వరగా వరుసలను మార్చినందుకు అనర్హు రాలిగా ప్రకటించడము జరిగినది.

దేశమంతటి యొక్క అత్యుత్సాహము గుండెపగిలిపోయేలే మారిపోయినది. షిని యొక్క ప్రయాసతో కూడిన పని, సంకల్పము మరియు అవిశ్రాంత ప్రయత్నాలు ఆమె పొందుకొనవలసిన విజయమును పొందుకొనుటకు సరిపోలేదు. అది వినాశకరమైన దెబ్బ- అది కేవలము షినికి మాత్రమే కాదు.


తరువాయి భాగము 3వ పేజిలో





## ప్రతిధ్వనించు పిలుపు

### క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.


తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ Please Subscribe and Share ★

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...

REACHING NATIONS





### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

**...నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును. - హెబ్రీ 6 : 14**

ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క ప్రశస్త నామములో మీకు శుభములు!

మనము 2025వ నూతన సంవత్సరములో ప్రవేశించిన విధముగా, ఆయన సమృద్ధియైన కృప మరియు నమ్మకత్వమును బట్టి దేవునికి మహిమను చెల్లిద్దాము. ఆయన పరిశుద్ధ నామమునకు మహిమ కలుగునుగాక!

ఎలా ఉన్నారు? ఈ వర్తమానము మీరు చక్కని ఆరోగ్యము మరియు స్థిరమైన విశ్వాసములో ఉండునట్లు కనుగొనునని నేను నిరీక్షించుచున్నాను. ఆయన మనపై కుమ్మరించిన లెక్కలేనటువంటి ఆశీర్వాదములనుబట్టి ప్రభువైన యేసుక్రీస్తుకు మనము ఎప్పటికి కృతజ్ఞులమై యుండాలి. ఈ ఉదయకాలపు వేళ, నేను మీ ఆత్మీయ, శారీరక మరియు ఉద్వేగ క్షేమము కొరకు ప్రార్థించాను.

నాయందు ఎంతగానో ప్రతిధ్వనించిన ఆత్మీయ వర్తమానమును మీతో పంచుకొనుటకు నేను నడిపించబడుచున్నట్లుగా భావించాను:

సరిచేయడము అనేది శిక్షించడము కాదు!

మనము దేవుని యొక్క విడుదలను పూర్తిగా గ్రహించకుండ లేక దానిని మెచ్చుకొనకుండ నిరంతరము అనుభవిస్తున్నట్లయితే, మనము అల్ప సంతోషమునకు గురిఅవుతాము. గర్వము మన హృదయములలోనికి తెలివిగా ప్రాకిపోతుంది, దేవునిపై మనము ఆధారపడుటను తక్కువ చేస్తుంది మరియు మన కృతజ్ఞతను తగ్గిస్తుంది. ఆయన ప్రేమలో, దేవుడు మనలను సరిచేయటానికి మరియు నడిపించటానికి గద్దించవచ్చును.

గద్దింపు మాత్రమే మనలో మార్పు తీసుకొని రానప్పుడు, దేవుడు మనలను తగ్గించుటకు మరియు ఆయన దగ్గరకు వచ్చుటకు బాధకరమైన క్షణములను అనుమతిస్తాడు. కీర్తన 119:75 నందు కీర్తనాకారుడు ఒక రకమైన బాధను సూచించాడు, శిక్షగా కాదు అయితే ఆయన నుండి మనము దూరముగా వెళ్ళకుండ నిలుపుటకు ప్రేమపూర్వకముగా సరిచేయుట.

దేవుని యొక్క గుణము ప్రేమ మరియు నమ్మకత్వమునందు వేరుపారినది. ఆయన నమ్మకత్వము స్థిరత్వమును మరియు కదలని సమర్పణను సూచిస్తుంది. మానవుల వలె కాకుండ, దేవుడు చెడుతనముతో పగ తీర్చుకొనడు, బదులుగా, ఆయన నిరంతరము తన ప్రేమలో నిలిచియుండును. అవిధేయతకు శిక్షగా బాధను తప్పుగా వివరించవద్దు. దేవునియొద్దనుండి దూరమైనవారికి శిక్ష భద్రము చేయబడినది, సరిచేయడము అనేది కొంత కాలము మాత్రమే దారి తప్పిన తన పిల్లలను క్రమశిక్షణలో ఉంచే ప్రేమతో కూడిన కార్యము.

కోపమును బట్టి దేవుడు తన పిల్లలను సరిచేయడు అయితే వారు పెరగాలి మరియు అభివృద్ధి చెందాలి అని చూచుటకు లోతైన కోరికతో ఆయన సరిచేయును. దీనిని అర్థము చేసుకొన్నప్పుడే కృతజ్ఞతగల హృదయముతో మరియు సరియైన వైఖరితో ఆయన మనలను సరిచేయుటను మనము అంగీకరిస్తాము. సరియైన దృక్పధముతో బాధను కౌగలించుకొనుటలో చక్కని ఉదాహరణ ఎవరనగా యోసేపు (ఆదికాండము 50:15-21).

యెహోవా, నీ తీర్పులు న్యాయమైనవనియు విశ్వాస్యతగలవాడవై నీవు నన్ను శ్రమపరచితివనియు నేనెరుగుదును. కీర్తనలు 119:75.

దేవుడు మిమ్ములను సమృద్ధిగా ఆశీర్వదించునుగాక!

క్రీస్తుయేసునందు మీ సేవకులు

*Pr. Alex Samson Sam*
*Pr. S. Sam Selva Raj*

(+91) 98410 71858 / (+91) 98412 71858 E.mail : sam@echoofhiscall.org

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము...

అయితే ఆమెను మెచ్చుకొని మరియు ఆమెయందు విశ్వాసముంచిన ప్రతి భారతీయుడికి. నేడు కూడ, ఆ క్షణమును గురించి నేను ఆలోచించినప్పుడు, నా హృదయము షిని కొరకు బాధపడుతుంది ఏలయనగా ఆ క్రీడాకారిణిని నేను ఎంతగానో గౌరవిస్తాను మరియు మెచ్చుకుంటాను.



### విజయమును సాధించుటకు పరుగెత్తుము!

జీవితము అనేది ఒక పరుగుపందెము మరియు దేవుడు మనలో ప్రతి ఒక్కరికి ఒక ప్రత్యేకమైన జాడను నియమించాడు. కొందరు చిన్న దూరాన్ని గరిష్ట వేగంతో పరుగులు పడే వ్యక్తులు, ఇతరులు ఎక్కువ దూరాన్ని పరుగెత్తువారు మరియు కొందరు గుర్రపు పందెపు క్రీడాకారులు, ప్రతి ఒక్కరు ప్రత్యేకమైన నైపుణ్యములను మరియు ప్రణాళికలను అక్కఱగా కలిగియున్నారు. ఎవరో ఒకరి పరుగు పందెమును మనము పరుగెత్తలేము ఏలయనగా దేవుడు ప్రతి ప్రయాణమును తన ప్రణాళిక ప్రకారముగా రూపొందించాడు.

ప్రతియొక్క పరుగుపందెము వేరు వేరు స్థాయిల బలమును, ప్రణాళిక మరియు బలమును కోరుకుంటుంది. చిన్న దూరాన్ని గరిష్ట వేగంతో పరుగెత్తే వ్యక్తి ఎక్కువ దూరానికి పరుగెత్తే పందెమునకు చాలా సుళువుగా మార్చుకొనలేడు, లేక సుదూర పరుగు పందెములో పరిగెత్తే వ్యక్తి కొంత దూరము పరుగెత్తే పందెములో అత్యంత ప్రయత్నము మరియు సిద్ధపాటు లేకపోయినట్లయితే ఉన్నత స్థితిని సాధించలేడు. అదే విధముగా, దేవుడు మనలను ఆయన మన యెదుట ఉంచిన పరుగు పందెములో పరుగెత్తుటకు కృప మరియు సామర్థ్యముతో నింపును.

ఇతరుల ముగింపు గీతమీద మన మనస్సును ఉంచుకొనకుండ దేవుడు మన కొరకు ప్రత్యేకముగా నియమించిన ఉద్దేశమును నెరవేర్చుటకై పట్టుదలతో మన పరుగు పందెములో పరుగెత్తుదము.

వేరే విధమైన పరుగు పందెమును పరుగెత్తుటకు మనము ఎన్నుకొన్నట్లయితే-అది పేరుగాంచినదని, ఆధునికమైనదని, లేక సురక్షితమైన ఫార్ములాగా కనిపిస్తున్నదని- మనము మన ఉద్దేశము యొక్క సారాంశమును తప్పిపోతాము. ఆ విధముగా చేయడము ద్వారా, నిజమైన పరుగుపందెమును మనము పరుగెత్తలేము. అంతిమ లక్ష్యము ఏమనగా దేవుడు మన కొరకు సిద్ధపరచిన జాడలో మనము నిలిచి తాను వాగ్దానము చేసిన బహుమానమును పొందుట.

మనకు నిర్ణయించిన మార్గమునుండి తప్పిపోయి ఇతరుల యొక్క మార్గములో పరుగెత్తినట్లయితే, మనము మొదటగా పూర్తిచేసినప్పటికి, మనము ఇంకను పోగొట్టుకున్నవారమే. బహుమతి మనదిగా ఉండదు. ఇందుకే బైబిల్ మనకు ఈ విధముగా బోధిస్తుంది.

పందెపు రంగమందు పరుగెత్తువారందరు పరుగెత్తుదురు గాని యొక్కడే బహుమానము పొందునని మీకు తెలియదా? అటువలె మీరు బహుమానము పొందునట్లుగా పరుగెత్తుడి. (1 కొరింథీ... 9:24) (యన్.ఐ.వి).

### మనము పరుగు పందెమును ఏ విధముగా పరుగెత్తుదము?



### 1. నమ్మకముగా పరుగెత్తుము!

నేను మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, నా విశ్వాసమును కాపాడుకొంటిని. 2వ తిమోతి 4:7.

బహుమానమును సంపాదించుకొనుటకు, మనము నమ్మకముగా పరుగెత్తవలయును. మన జీవితములలోని ప్రతి దానియందు నమ్మకత్వము అనేది చాలా ప్రాముఖ్యమైనది-అది మన పనిలో కావచ్చును, వివాహములో కావచ్చును, ఆర్థిక పరిస్థితులు, బంధములు లేక ఆత్మ సంబంధమైన ప్రయాణము అను మొదలగువాటిలో కావచ్చును.

పరుగెత్తడానికి దేవుడు మనలను పిలిచిన పరుగుపందెము అనునది ఒక సాధారణమైన దూరము కాదు, ఇది యుద్ధరంగము. పౌలు చెప్పినట్లుగా, నేను మంచి పోరాటము పోరాడితిని. ప్రతి దినము, మన జీవితములలో ఉన్న దేవుని ఉద్దేశమును పాడుచేయడానికి సిద్ధముగా ఉన్న ఈ లోకాధిపతికి వ్యతిరేకముగా ఆత్మ సంబంధమైన యుద్ధములో మనము పాలుపంచుకోవాలి. అపవాది యొక్క పని చాలా స్పష్టము. అదేమనగా దొంగలించుట, హత్య చేయుట మరియు నాశనము చేయుట (యోహాను 10:10). ఏదేను తోటలో అపవాది ప్రారంభించిన శోధనను అతడు మన జీవితములో కూడ కొనసాగిస్తాడు అదేమనగా మన సృష్టికర్త వట్ల మన యొక్క నమ్మకత్వమును శోధించుటకు వాడు వెదకును.

దేవుని నమ్మకత్వమును సర్పము ప్రశ్నించినది, ఆ విధముగా హవ్వ మనస్సులో సందేహమును విత్తినది. ఈ కార్యము దేవునియందు ఆమె విశ్వాసమును మరియు ఆయన ఆజ్ఞను తక్కువ అంచనా వేయునట్లు చేసినది, తుదకు ఆమె విశ్వాసమును పాడుచేసినది. వ్రాయబడిన విధముగా.

అందుకు సర్పము మీరు చావనే చావరు, ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరువబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పెను ఆదికాండము 3:4,5.

ఈ మోస కారణముచేత, సర్పము ఆదాము మరియు హవ్వలు వారి సృష్టికర్తతో వారు కలిగియున్న చక్కని బంధమును దొంగిలించినది, నాశనము చేసినది మరియు హత్యచేసినది.

దేవుడు మనము నమ్మదగినవారముగా ఉండాలని పిలిచాడు ఏలయనగా ఆయన నమ్మదగినవాడు. హెబ్రీ... 10:23 మనకు జ్ఞాపకము చేయునదేమనగా:

వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము.

దేవుడు వాగ్దానము చేసినప్పుడు ఆయన దానిని నెరవేర్చును. మీ ప్రార్థనలు సంవత్సరాలుగా జవాబు పొందనివిగా కనబడుచున్నప్పటికి, ఆయన మిమ్ములను మరచిపోలేదని మీరు ఎరుగాలి. కీర్తనలు 56:8 నా కన్నీళ్లు నీ బుడ్డిలో నుంచబడియున్నవి అవి నీ కవిలెలో కనబడును గదా. ఆయన తన ప్రజల పట్ల ఎప్పటికిని నమ్మదగినవాడుగా ఉంటాడు తగిన సమయములో జవాబును అనుగ్రహిస్తాడు.

కాబట్టి, మీ పరుగు పందెమును నిరంతరము కొనసాగించుము, ఆయన మీలో చేయుచున్న పనికి ఆధారము మీరు చూడకపోయినప్పటకి మన నమ్మదగిన దేవుడికి నమ్మకముగా ఉండుట అనేది స్థిరమైన విశ్వాసమును కోరుకుంటుంది.

దేవుడు మనలను ఇప్పటికే హెచ్చరించాడు:

ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు, పది దినములు శ్రమ కలుగును, మరణమువరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీట మిచ్చెదను. ప్రకటన... 2:10.

మనము పరుగెత్తుచున్న పరుగు పందెము అంత సులువైనది కాదు-అది గుర్రపు పందెమును పోలినది, అనేకమైన ఆటంకములతో కూడుకొన్నది నీటిని దాటుట, తెరవబడిన గుంతలు మరియు సాధారణ కంచెలు అను మొదలగువంటివి, అయినప్పటికీ, నిరంతరము మనము పరుగెత్తుటకు పిలువబడ్డాము, విశ్వాసమందు స్థిరముగా ఉండుటకు పిలువబడ్డాము.

శ్రమలు మరియు సవాళ్ల మధ్యలో - అవి శారీరకముగా, ఉద్వేగపూరితముగా, ఆత్మసంబంధముగా, లేక ఆర్థికముగా ఉండవచ్చును ఇటువంటి పరిస్థితులలో మనము మన విశ్వాసమును పట్టుకొని ఉన్నట్లయితే-మనము విజేత యొక్క కిరీటమును పొందుకుంటాము. పరుగుపందెమునందు మధ్యలో నిలిపివేయుట లేదా వెనుదిరగడము సాధ్యము కాదు. బదులుగా, మనము ఖచ్చితముగా మన హృదయాలలో యథార్థతతో మరియు మన ఆత్మలయందు విశ్వాసముతో పట్టుదలతో ముందుకు సాగాలి.

మన ప్రస్తుత పరిస్థితులతో సంబంధము లేకుండ మన పిలుపులో నమ్మకత్వము అనునది చాలా ప్రాముఖ్యము. దేవుడు మనకు దేనినైతే అప్పగించాడో-అది గొప్ప బాధ్యత అయివుండవచ్చును లేక చిన్నది కావచ్చును అయితే మనము నమ్మకముగా ఉండాలి. ఒక చిన్న కంపెనీలో నిరాడంబరమైన స్థానములో ఉన్నప్పటికి నమ్మకముగా ఉండుము. ఎవరు చూడనప్పటికి నమ్మకముగా ఉండుము, దేవుడు సమస్తమును చూచుచున్నాడు.

శ్రద్ధగా పనిచేయుము. బైబిల్ మనకు జ్ఞాపకము చేయు విధముగా:

తన పనిలో నిపుణతగలవానిని చూచితివా? అల్పులైనవారియెదుట కాదు వాడు రాజులయెదుటనే నిలుచును (సామెతలు 22:29).

మీరు పనిచేయు స్థలములో మీరు మెప్పు పొందుకొనకపోవచ్చును- నమ్మకముగా ఉండుము. మీరు మీ స్నేహితులు లేక కుటుంబము మధ్య గుర్తింపు పొందకుండ ఉండవచ్చును - నమ్మకముగా ఉండుము. మీ సంఘ సభ్యుల కనుదృష్టిలో మీరు ప్రాముఖ్యత లేనివారుగా మీరు భావించవచ్చును - నమ్మకముగా ఉండుము. దేవుడు, అంతిమముగా ఫలితమును ఇచ్చువాడు, రహస్యముగా నీ పనిని చూస్తాడు మరియు తగిన సమయమందు బహిరంగముగా మీరు బహుమానమును అనుగ్రహిస్తాడు.

ప్రభువు సెలవిచ్చు ఒక దినము వస్తుంది:

అతని యజమానుడు భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైనవాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని అతనితో చెప్పెను (మత్తయి 25:21).

మన విశ్వాసములో స్థిరముగా నిలిచియుండుటకు - నమ్మకముగా మరియు కదలకుండ - రాజీపడకుండ, మనము ఎదుర్కొను సవాళ్లతో సంబంధము లేకుండ దేవుడు మనకు బలమును అనుగ్రహించాలని నేను ప్రార్థన చేయుచున్నాను. యేసుక్రీస్తు కొరకు నిజమైన రాయబారులుగా ఉండుటకు మనము పోరాడుదము.

## 2. ఓపికతో పరుగెత్తుము!

మనయెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము (హెబ్రీ 12:1).

ఓపిక మరియు పట్టుదల అనునది ఏ క్రీడాకారుడికైనా అత్యంత ప్రాముఖ్యమైన గుణము. ప్రయాణము కష్టమైనప్పుడు, విడిచిపెట్టుటకు ఎంతమాత్రము అవకాశము ఇవ్వకూడదు. సఫలత అనునది సమర్పణ, క్రమశిక్షణను మరియు అన్ని సౌకర్యాలు విడిచి జీవించుటకు ఇష్టపడునట్లు చేయుట అను మొదలగువాటిని కోరుకొంటుంది. అది కష్టపడి పనిచేయుటను, పోరాటము, చెమట కార్చడము, నొప్పి మరియు నిరాశ చెందు క్షణములను కూడ అనుభవించపరిస్థితులను కోరుకొంటుంది.

అదేవిధముగా, మన క్రైస్తవ నడక కూడ చాలా సులువైనది కాదు. మనము శ్రమలను ఎదుర్కొనాలి, యుద్ధములను ఎదుర్కొనాలి మరియు మన విశ్వాసమును పరీక్షించు సవాళ్లను ఎదుర్కోవాలి. కొన్ని సమయాలలో, అది ఒంటరితనమును తీసుకొని-రావచ్చును, మనము ఒక దారిలో నడుచుచున్నప్పుడు ఇతరులు దానిని గ్రహించలేకపోవచ్చును. ప్రాపంచిక విలువ కలిగిన వారితో సమలేఖనం చేయకపోవడము లేదా రాజీపడకపోవడము మనకు విచిత్రమైన అనుభూతిని కలిగిస్తుంది.

ఈ భావాలు సాధారణము, అయితే మనము జ్ఞాపకము ఉంచుకోవాల్సినదేమనగా ఈ మార్గము కష్టమైనప్పటికి మరియు సవాళ్లతో కూడినదైనప్పటికీ, నిత్య సంతోషమునకు అది నడిపిస్తుంది మరియు నెరవేర్పునకు నడిపిస్తుంది. కదలని సంకల్పముతో, దేవుడు మన మార్గములోని ప్రతి అడుగునందు మనతో ఉన్నాడని ఎరిగి ముందుకు సాగుదాము.

గొప్ప దైవజనులు ఇటువంటి భావనలనే అనుభవించారు. ఏలీయా విలపించాడు,... నేను ఒకడను మాత్రమే మిగిలియున్నాను,... 1వ రాజులు 19:10. దావీదు తరచుగా ఒంటరితనమును అనుభవించాడు, మరియు మోషే కూడ అటువంటి క్షణములను అనుభవించాడు. ఈ భావనలు మనకు క్రొత్త ఎంతమాత్రము కావు. ఏది ఏమైనా, మన పరుగుపందెములో పట్టుదలతో మనము పరుగెత్తుటకు మనలను బలపరచునది ఏమనగా మన ముందు జీవించిన విశ్వాసుల యొక్క సాక్ష్యము.

ప్రయాణము అలసిపోయే విధముగా ఉన్నట్లుగా మనము భావించినప్పటికి, మనము ముందుకు సాగాలి. గమ్య స్థానము చేరుకొనేలోపే ఎల్లప్పుడు సహాయము మనకు చేరుతుంది. మనలో కొందరు నిరుత్సాహ పరచు మాటలను ఎదుర్కొనుచు ఉండవచ్చును, అబద్ధపు నిందలను, అపార్థములను ఎదుర్కొనుచు ఉండవచ్చును, లేక అంతరంగములో నిరాశ, ప్రభువా నేను ఎందుకు పరుగుపందెములో కొనసాగాలి? అని ప్రశ్నించడము అను మొదలగునవి ఉన్నప్పటికి, మనము పట్టుదలతో పరుగుపందెములో పరుగెత్తుటకు పిలువబడ్డాము.

ఎవరు ఒంటరితనమును కోరుకోనరు, మనమందరము అందరితో కలసి ఉండాలని కోరుకుంటాము. అయినప్పటికి, మనము మన హృదయములను కాపాడుకోవాలి. మనము లోకముతో స్నేహమును కోరుకున్నప్పుడు, దేవునికి శత్రువులు అగు ప్రమాదములో పడతాము (యాకోబు 4:4). లోకపు విలువలతో స్నేహము చేయువారు వ్యభిచారులుగా మరియు వ్యభిచారిణులుగా పోల్చబడుటను బైబిల్ మనకు హెచ్చరికగా తెలియజేస్తుంది.

కాబట్టి, మనము దేవుడు మన యెదుట ఉంచబడిన పరుగుపందెములో మెలకువగా నిలిచియుండాలి. రాజీపడుటకు ఎంత మాత్రము అవకాశము ఇవ్వకూడదు. స్థిరముగా నిలిచియుండుము, బహుమానము నిత్యమైనది.

## 3. పరుగుపందెమును ముగించునట్లుగా పరుగెత్తుము!

ఈ పరుగుపందెము యొక్క తుది లక్ష్యము కేవలము ముగించుట మాత్రమే కాదు అయితే దానిని విజయవంతముగా మరియు బహుమానమును పొందు విధముగా పరుగెత్తాలి. అపొస్తలుల కార్యములు 20:24 నందు సెలవిచ్చిన ప్రకారముగా, .... అయితే దేవుని కృపా సువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుటయందు నా పరుగును, నేను ప్రభువైన యేసువలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నాకెంత మాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు.

ప్రియమైన స్నేహితులారా, జీవితము క్షణికమైనది మరియు యేసు కొరకు ఏమి చేశామో అది మాత్రమే శాశ్వతముగా ఉంటుంది. ఈ సంవత్సర ప్రారంభములో మనము నిలిచియున్న విధముగా, మనలను మనమే స్వపరీక్ష చేసుకొను సమయమిది.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1989

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఫిబ్రవరి 19 2025 నుండి 2025 మార్చి 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

ఫిబ్రవరి 19. మా మీడియా పరిచర్య మరియు ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ సువార్త వినని అనేక భాషలు మాట్లాడే వారిని చేరునట్లు ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 20. అత్యంత క్రమమైన రీతిలో పనిచేయుటకు మా సంఘ పరిచర్యను ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 21. మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల విద్యార్థుల యొక్క దైవిక కాపుదల కొరకు.

ఫిబ్రవరి 22. మా భాగస్వాముల యొక్క ఆర్థిక మరియు నీతి సహకారమును ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 23. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల దేవుని కనికరమును బట్టి

ఫిబ్రవరి 24. పలురకములైన పరిచర్యల ద్వార సువార్తను వ్యాపింపజేయుటలో మా సీనియర్ పాస్టర్ యొక్క సమర్పణను బట్టి

ఫిబ్రవరి 25. మా సంఘ కార్యక్రమములన్నిటిలో ఆసక్తితో యౌవనులు పాలుపంపులు పొందునట్లు ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 26. మా ప్రతిధ్వనించు పిలుపు ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు

ఫిబ్రవరి 27. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు కుటుంబమును సమస్త విధములైన కీడులనుండి కాపాడు-చున్నందుకై

ఫిబ్రవరి 28. ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో ఆదివారపు కార్యక్రమములలో దేవుని వాక్యపు శక్తిని బట్టి

మార్చి 01. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ మరియు ఇతర ఉద్యోగులను ఆశీర్వదించినందుకు.

మార్చి 02. మా పనివారిపట్ల ఆయన సమృద్ధియైన ఆశీర్వాదములను కుమ్మరించినందుకు.

మార్చి 03. మిషన్ మీద మనస్సు ఉన్న సభ్యులతో మా ప్రధాన సంఘమును ఆశీర్వదించినందుకు.

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

మార్చి 04. ఇశ్రాయేల్, పాలస్తీనా, రష్యా మరియు ఉక్రెయిన్ దేశాలమధ్య సమాధానము కొరకు

మార్చి 05. అన్ని దేశాలయొక్క ఐక్యత మరియు సమాధానము కొరకు

మార్చి 06. సువార్తను ఎటువంటి మార్పుచేయకుండ క్రైస్తవ ప్రసంగీకులు దానిని సంపూర్ణముగా ప్రకటించుట కొరకు

మార్చి 07. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలకు 2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకు గాను అర్హ త కలిగిన విద్యార్థుల కొరకు

మార్చి 08. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క 2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకు గాను నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు

మార్చి 09. దేశములోని పిల్లలు మరియు యౌవనులు యేసుక్రీస్తును వారి స్వంత రక్షకుడిగా అంగీకరించుట కొరకు

మార్చి 10. మొబైల్ ఫోన్ మరియు ఆన్‌లైన్ ఆటలకు బానిసలైన ప్రపంచములోని పిల్లలు మరియు యౌవనుల కొరకు

మార్చి 11. వృద్ధాశ్రమములలో ఉన్న వృద్ధుల కొరకు

మార్చి 12. ఈ నెలలో ప్రభువు ప్రతి అక్కరను తీర్చునట్లు

మార్చి 13. మా భాగస్వాములు మరియు రాష్ట్ర కో- ఆర్డినేటర్ల యొక్క మంచి ఆరోగ్యము కొరకు

మార్చి 14. భారతదేశములోని సువార్త అందని ప్రదేశములను సువార్తతో నింపునట్లు దేవుడు మమ్ములను బలపరచునట్లు

మార్చి 15. ఈ 2025వ నూతన సంవత్సరములో సమృద్ధి కనికరముకొరకు

మార్చి 16. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త విధములైన కీడులనుండి కాపాడుచున్నందుకు

మార్చి 17. ప్రపంచములోని స్త్రీలు మరియు పిల్లలందరి కాపుదల కొరకు

మార్చి 18. మా ఉద్యోగస్థుల ఆరోగ్యము కొరకు.

4వ పేజి తరువాయి భాగము...

దేవుడు మీ యెదుట ఉంచిన పరుగుపందెములో మీరు పరుగెత్తుచున్నారా? మీరు సరియైన మార్గములోనే ఉన్నారా? మీరు సమస్తమును ఇచ్చి, ఆటంకములు, ఎదురుదెబ్బలు మరియు సవాళ్లు అను మొదలగునవి మిమ్ములను వెనుకంజ వేయునట్లు చేస్తున్నప్పటికి పట్టుదలతో పరుగెత్తుచున్నారా? లేదంటే, తిరిగి సమర్పించుకోవడానికి ఇది సరియైన సమయము.

నమ్మకముగా, ఓపికతో మరియు బలముగా ముగించాలనే సంకల్పముతో పరుగెత్తుదము. విడిచి-పెట్టవద్దు! దేవుడు నమ్మదగినవాడు. ఆయన కృప ఎక్కడైతే చాలినంతగా ఉండదో అక్కడికి ఆయన ఎప్పటికిని నడిపించడు.

నీవు మోయుచున్న భారము నీకు అధికమైనట్లయితే, చాలా భారముగా ఉన్నట్లయితే లేక ఉద్వేగపూర్వకముగా ఎండిపోతునట్లయితే, దేవుని-యెదుటకు వెళ్లుము ఆయన యెదుట మీ హృదయమును కుమ్మరించుము. ప్రభువా, ఈ విషయములో నేను ఎంతో ఇబ్బంది పడుచున్నానని చెప్పుము. నా భుజములమీద ఈ భారముతో నేను నిరంతరము పరుగెత్తలేనని చెప్పుము.

రాజైన హిజ్కియా ఉదాహరణను గురించి ఆలోచించుము. అష్షూరు రాజు మాటలు ఎప్పుడైతే అతడు విన్నాడో, అతని హృదయము పగిలిపోయినది. అతడు పూర్తిగా నిస్సహాయస్థితిలో ఉండిపోయాడు. అష్షూరు రాజు అతనిని ఈ విధముగా చెప్పుచు ఎగతాళి చేశాడు, నాకు వ్యతిరేకముగా నిలుచుటకు నీకు ఎంత ధైర్యము? నీకున్న ధైర్యము ఏమిటి? నా చేతినుండి నిన్ను ఎవడు రక్షించును? ముగించబడినది. ఎవరు నిన్ను విడిపించలేరు. నీ కిష్టమైనట్లయితే, నేను 2,000 గుఱ్ఱములను ఇస్తాను- నాకు వ్యతిరేకముగా పోరాటము చేయుటకు! నీవు వాటికి రౌతులను కనుగొనుము.

ఎంతటి సవాలు? ఆ క్షణములో రాజైన హిజ్కియా యొక్క మానసిక మరియు ఉద్వేగ పరిస్థితిని గురించి ఆలోచించుము. అయినప్పటికి, తన నిరాశలో, హిజ్కియా తన బలమునకు నిజముగా ఎవరు ఆధారమో ఆ దేవుని వైపునకు తిరిగాడు.

ఈ పరిస్థితిలో మీరు ఏమి చేస్తారు? అష్షూరు రాజులు బందీలపట్ల, ప్రత్యేకముగా ప్రత్యర్థి రాజులపట్ల చాలా క్రూరముగా ప్రవర్తిస్తారు మరియు అపఖ్యాతి పాలు చేస్తారు. దీనిని ఎరిగి, తన భవిష్యత్తు బలహీనముగా అగుపడుచున్నట్లుగా గ్రహించాడు. అతడు తన విశ్వాసమును విడిచిపెట్టి అతనియెదుట ఉంచబడిన పరుగుపందెమును పూర్తిచేయుటలో విఫలమయ్యేవాడు. ఏది ఏమైనా, యెషయా 37వ అధ్యాయము భిన్న అభిప్రాయమును బయలుపరుస్తుంది:

1. అతడు ప్రభువు సన్నిధివైపునకు తిరిగాడు - హిజ్కియా దేవాలయములోనికి వెళ్లి దేవుని యెదుట తన్ను తాను తగ్గించుకున్నాడు.

2. అతడు తన సమస్యలను దేవునితో చెప్పుకున్నాడు- అతడు తన హృదయమును ఆయన యెదుట కుమ్మరించి ఆయన నుండి సహాయమును కోరుకొన్నాడు. కీర్తనలు 119:26 నందు దావీదు వ్రాసిన విధముగా, నా చర్య అంతయు నేను చెప్పుకొనగా నీవు నాకు ఉత్తరమిచ్చితివి నీ కట్టడలను నాకు బోధింపుము. ఇదే విధముగా హిజ్కియా చేశాడు. మరొక అనువాదము ఈ విధముగా అనువాదము చేసినది, నా జీవితమంతటిని నేను నీకు తెలియజేసితిని. అదే విధముగా, మన సమస్యలు, ఓటములు మరియు నిరాశలను దేవుని యొద్దకు తీసుకొనిరావడానికి మనము ప్రోత్సహించ-బడ్డాము. మనము ఎప్పుడైతే చేస్తామో, ఆయన ముందటి మార్గమును మనకు బోధించును.

**పరుగుపందెమును నిరంతరము కొనసాగించుము!**

ప్రియమైన దైవజనుడా మరియు దైవ-జనులారా, మీ పరిచర్యలో నమ్మకముగా ఉండి అలసిపోయారా? పట్టుదలతో ఉండు విషయములో మీరు ఇబ్బంది పడుచున్నారా? విడిచిపెట్టవద్దు! విడిచి-పెట్టుటకు ఇది సమయము కాదు. లేచి నిలబడి ఆయన ఆపు అన్నంతవరకు నిరంతరము పరుగెత్తుము!

మనము ఎదుర్కొను సవాళ్లు ఏమైనప్పటికిని, ఓపికతో మనము పరుగెత్తుదము.

## ఏ విధముగా పరుగెత్తకూడదు?

వ్యర్థముగా పరుగెత్తవద్దు. పౌలు గలతీయు-లకు వ్రాసిన పత్రిక 2:2 నందు ఈ విధముగా వ్రాశాడు, ... నా ప్రయాసము వ్యర్థమవునేమో, లేక వ్యర్థమై పోయిన-దేమో అని.... విశదపరచితిని.

దేవుడు మన యెదుట ఉంచిన పరుగు-పందెమును మనము జాగ్రత్తగా పరుగెత్తాలి మరియు మన ప్రయత్నములను వ్యర్థపరచకూడదు. ప్రపంచ క్రీడాకారుడైన షిని అబ్రాహాము నుండి మనము పాఠమును నేర్చుకోవాలి. ఆమె తన పరుగుపందెమును మొదట ముగించినప్పటికి, ఆమె తన మెడల్ పోగొట్టుకొన్నది, ఏలయనగా కనిపించని చిన్న పొరపాటు-వలన.

కొన్నిసార్లు, మనము కష్టపడుచు ఉండ-వచ్చును, సమర్పణ కలిగియుండవచ్చును మరియు నమ్మకముగా ఉండవచ్చును, అయినప్పటికి బహుమాన-మును పొందుటకు మనము విఫలత చెందవచ్చును. ఎందుకు? ఏలయనగా దేవుడు మన నుండి ఏమి కోరుకొనుచున్నాడో దానిని మనము అధిగమించి ప్రవర్తించవచ్చును. మనము పరుగెత్తుటకు ఆయన సిద్ధపరచిన ప్రత్యేక పరుగు పందెమును అర్థము చేసుకొనడములో మనము తప్పిపోయి ఉండవచ్చును.

ఆయన చిత్తమును వెదకుటకు సమయ-మును తీసుకొనుము, ఆయన ఉద్దేశమును వివేచించుము మరియు మన జీవితముల కొరకు ఆయన ప్రత్యేకముగా సిద్ధపరచిన వర్తమానమును డౌన్‌లోడ్ చేసుకొనుము. అప్పుడు మాత్రమే ఒక ఉద్దేశముతో పరుగెత్తగలము మరియు పరుగుపందెమును విజయవంతముగా ముగించవచ్చును.

తరువాయి భాగము 9వ పేజిలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS
Rush for Admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by
International Christian Leaders &
Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకం సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

**(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)**

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

**నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు న్యాయవిమర్శలో నీకు దోషారోపణచేయు ప్రతివానికి నీవు నేరస్థాపన చేసెదవు.....యెషయా 54 : 17.**

అనేకసార్లు, దేవుని రాజ్య విస్తరణకొరకు మేము నూతన పరిచర్యను ప్రారంభము చేసిన ప్రతిసారి, మేము పలువిధములైన వ్యతిరేకతలను మరియు కష్టములను ఎదుర్కొనవలసియుండెను. కొన్నిసార్లు, ఇబ్బందులు సాతాను నుండి ప్రత్యక్షముగా వస్తాయి. మరియు కొన్నిసార్లు ఇబ్బందులు ప్రజల ద్వారా వస్తాయి. అనేక సందర్భములలో, నేను కష్టములను మరియు వ్యతిరేకతలను ఒక్కడినే ఎదుర్కొనవలసియుండెను.

మేము మా ప్రధాన మిషన్ భవనమును నిర్మించుచున్నప్పుడు, ఆ ప్రదేశములో నివసించుచున్న ప్రజలు ఎంతమాత్రము సంతోషముగా లేరు. నిర్మాణము జరుగుచున్న సమయములో వారు నాకు చాలినంత ఇబ్బందులను కలుగజేయడానికి ప్రయత్నించారు. పనివారు కూడ ఎంతగానో ఇబ్బందికి గురి చేయబడ్డారు మరియు కొంతమంది కలుగజేసిన ఇబ్బంది వలన, అనేకమంది పనివారు ఉద్యోగమును విడిచిపెట్టి వెళ్లారు మరియు నేను ఈ పరిస్థితులలో నిర్మాణ విషయములో ముందుకు వెళ్లలేకపోయాను. ఈ విస్తారమైన వ్యతిరేకతలను చూచిన కాంట్రాక్టర్ కూడ తన పనివారిని తీసుకొని అక్కడి నుండి వెళ్లిపోయాడు. ఇతడు క్రైస్తవుడు.

ప్రభువు పనులకు ఎవరైతే వ్యతిరేకులో వారు నా దగ్గరకు ఎంతో సాత్వికముగా వచ్చి ఆ ప్రత్యేకమైన స్థలములో ప్రభువు పనిని నిలిపివేయుమని అడిగారు మరియు క్రైస్తవులు ఉండు ప్రదేశమునకు మార్చుమని అడిగారు మరియు దానికొరకు నాకు కావలసినంత ధనమును ఇచ్చుటకు వారు సిద్ధముగా ఉండిరి. నేను నా పిలుపు విషయములో ఎంతో మొండిగా ఉంటిని కాబట్టి నేను ఎంతో దీనముగా నేను మీ మాట వినలేనని చెప్పాను మరియు ఈ పని జీవము గల దేవునిదని వివరించాను మరియు ఎంతమాత్రము దేవుని పనికి వ్యతిరేకముగా నిలువవద్దని వారిని వేడుకొన్నాను.

వారు నిరంతరము నాకు మానసిక మరియు శారీరక ఇబ్బందులను కలుగజేయుచుండిరి. ఈ శ్రమ సమయమున, నేను ఆ పట్టణములోని అనేక క్రైస్తవ నాయకులను సమీపించాను మరియు క్రైస్తవ న్యాయాధిపతులను నాతో చేతులు కలుపుటకు కోరుకున్నాను. దురదృష్టవశాత్తు ఎవరు నాకు సహాయము చేయుటకు రాలేదు. అయితే నేను ప్రభువు నాతో ఉండుటకు ప్రార్థనలో ఎంతో సమయమును గడిపాను. విశ్వాసముచేత ముందుకు వెళ్లడానికి నేను సమాధానమును కూడ పొందుకున్నాను.

ఉదాహరణకు, ఒకరోజు కాంక్రీటు ఫ్లోరింగ్ పని ప్రారంభమైనది మరియు కాంక్రీటును సిద్ధముచేసిన ట్రక్కులు వచ్చాయి మరియు పని ప్రారంభమైనది. కొంతమంది ఇరుగుపొరుగువారు నాకు వ్యతిరేకముగా మరియు పనికి వ్యతిరేకముగా కేకలు వేయుటను ప్రారంభము చేశారు. ఏమి చేయాలో నాకు అర్థము కాలేదు మరియు నేను కలిపిన కాంక్రీటు ట్రక్కులను సంబంధించిన కంపెనీకి పంపించవలసి వచ్చెను, దానికంతటికి నేను ధర చెల్లించి ఉంటిని. అయితే కొన్ని రోజుల తరువాత పనిని పూర్తి చేయడానికి దేవుడు నాకు సహాయము చేశాడు.

తుదకు, పనియంతయు ముగించబడిన తరువాత, నేను నా స్నేహితులకు మరియు శ్రేయోభిలాషులకు భవన ప్రతిష్ఠ కార్యక్రమమునకు హాజరగుటకు ఆహ్వాన పత్రికలను పంపుటకు ప్రారంభము చేశాను. ఆ సమయములో, నాకు మరియు ప్రభువు పనికి వ్యతిరేకముగా నిలిచిన ప్రజలందరు కనిపించకుండ వెళ్లిపోయారు. కుటుంబ సమస్యల వలన కొందరు ఆ ప్రదేశమును విడిచిపెట్టవలసి వచ్చెను, వారిలో కొందరు వారి ఆస్తులను అమ్మి దూరముగా వెళ్లవలసి వచ్చెను, మరియు ప్రభువు పనికి వ్యతిరేకముగా ఉన్నవారి జీవితములలో ఎన్నో చెడు సంఘటనలు జరిగాయి. అయితే విషాదకరమైన విషయము ఏమనగా, నేను మా ప్రతిష్ఠ కార్యక్రమమునకు హాజరగుటకు వారికి ఆహ్వాన పత్రికలను ఇచ్చుటకు వారు లేక వారి కుటుంబములు ఎక్కడున్నారో అని వెదకినప్పుడు వారిని కనుగొనలేకపోయాను. కొన్ని ఇళ్లకు తాళము వేసియుండెను ఇప్పటికి కూడ మరియు అక్కడ ఎవరు చాలా కాలము నుండి నివసించడము లేదు. కొన్ని భవనములు పడగొట్టబడ్డాయి అక్కడ ఎవరు లేరు.

ప్రస్తుతము ప్రభువు పనికి వ్యతిరేకముగా అక్కడ ఎవ్వరు లేరు. ఆ ప్రదేశములో మా ప్రాంగణములు తీరికలేనివిగా ఉన్నాయి. ప్రజలు ప్రభువును స్వేచ్ఛగా ఆరాధిస్తున్నారు. దేవుని రాజ్య విస్తరణకొరకు రాత్రింబగళ్లు ఎన్నో కార్యక్రమములు జరుగుచున్నవి.

నీమీదపడు నీ శత్రువులను యెహోవా నీ యెదుట హతమగునట్లు చేయును, వారొక త్రోవను నీ మీదికి బయలుదేరి వచ్చి యేడు త్రోవల నీ యెదుటనుండి పారిపోవుదురు ద్వితియోప.... 28:7. నీతో కలహించువారిని నీవు వెదకుదువు గాని వారిని కనుగొనలేకపోవుదువు నీతో యుద్ధము చేయువారు మాయమై పోవుదురు అభావులగుదురు. యెషయా 41 : 12.

ప్రియమైన స్నేహితుడా, మీరు మీ జీవితములో మంచి పని చేయుటకు ప్రయత్నిస్తున్నప్పటికి గొప్ప విపత్తులు మరియు ఇబ్బందుల ద్వారా వెళ్లుచున్నావా? ఓపిక కలిగియుండుము మరియు దేవుని వైపునకు చూడుము. మీరు మీ జీవితములో సమస్తమును కోల్పోయినప్పటికి, భవిష్యత్తు ఇంకను నిలిచియున్నది.

************


6వ పేజి తరువాయి భాగము...

2 సమూయేలు 18వ అధ్యాయమునందు, మనము ఒక మనోహరమైన సంఘటనను ఎదుర్కొంటాము. అతని కుమారుడైన అబ్షాలోమునకు వ్యతిరేకముగా రాజైన దావీదు యొక్క యుద్ధములో యోవాబు యుద్ధము చేయుచుండెను. పోరాటము ఉన్నప్పటికి, దావీదు అబ్షాలోమునకు ఎటువంటి హాని కలుగకూడదని దావీదు చాలా స్పష్టముగా ఆజ్ఞాపించాడు. ఏది ఏమైనా, యుద్ధ సమయములో, యోవాబు విజయమును సాధించాడు, అయితే అబ్షాలోము చంపబడ్డాడు. ఈ విషాదకరమైన వార్తను దావీదుకు తెలియజేయవలసిన అవసరత ఉన్నది - ఇది అత్యంత సున్నితమైన పనియై ఉన్నది.

పరుగెత్తు ఇద్దరు వారికి వారే ఈ వర్తమానమును దావీదునకు తెలియజేయుటకు ముందుకు వచ్చారు. యోవాబు, ఏది ఏమైనా, అహిమయస్సుకు సూచించిన దేమనగా వర్తమానమును ఆ రోజు తీసుకొని వెళ్లవద్దు, మరొకసమయములో నీవు పరుగెత్తవచ్చునని సూచించాడు. బదులుగా, యోవాబు కూషు దేశమునకు చెందిన వర్తమానికుడిని ఎన్నుకొని తాను చూచిన దానిని తెలియజేయుమని చెప్పి పంపించాడు. ఆ కూషీయుడు పరుగెత్తుటకు ప్రారంభించాడు, అయితే అహిమయస్సు కలుసుకోవడానికి పట్టుబట్టి తుదకు యోవాబును తాను పరుగెత్తే విషయములో ఒప్పించాడు. వేగముగా పరుగెత్తువాడు కాబట్టి, అహిమయస్సు కూషీయుడిని దాటి రాజైన దావీదును మొదట కలుసుకున్నాడు.

దావీదు, గొప్ప నిరీక్షణతో ఎదురుచూచుచు, ఆసక్తితో యుద్ధ ఫలితమును గురించి అడిగాడు. ఏది ఏమైనా, అహిమయస్సు తన వేగము మరియు ప్రయత్నముతో, పూర్తి వివరాలు తెలియవని ఒప్పుకున్నాడు..... గొప్ప అల్లరి జరుగుట నేను చూచితిని గాని అది ఏమైనది నాకు తెలిసినది కాదని చెప్పెను. 2 సమూయేలు 18:29. అతడు అర్థవంతమైన వర్తమానమును కలిగినవాడు కాడు, అతడు ఎంతగానో పరుగెత్తినప్పటికి, ఎంతో సమర్పణతో మరియు పట్టుదలతో పరుగెత్తినప్పటికి సరియైన వర్తమానము లేనివాడు.

దీనికి వ్యతిరేకముగా, కూషీయుడు, నిదానముగా పరుగెత్తినప్పటికి, ఒక వర్తమానికుడిగా తన బాధ్యతను నెరవేర్చాడు. అతడు సమీపించినప్పుడు, అతడు ఎంతో స్పష్టముగా మరియు ఎంతో సున్నితముగా దానిని తెలియజేశాడు. దావీదు ప్రశ్నకు జవాబుగా,



*The Cushite tactfully informed David of Absalom's death.*

కూషీయుడు ఈ విధముగా చెప్పాడు,...యేలినవాడవును రాజవునగు నీ శత్రువులును నీకు హాని చేయవలెనని నీ మీదికి వచ్చినవారందరును ఆ బాలుడున్నట్టుగానే యుందురు గాక. 2 సమూయేలు 18:32. దానిని ప్రత్యక్షముగా చెప్పకుండ, కూషీయుడు అబ్షాలోము యొక్క మరణమును గురించి ఎంతో తెలివిగా తెలియజేశాడు.

అహిమయస్సు మరియు కూషీయుడి మధ్య పోలిక చాలా స్పష్టముగా ఉన్నది. అహిమయస్సు ఉత్తమముగా పరుగెత్తువాడు అయితే వర్తమానమును చక్కగా తెలియజేయువాడు కాదు. ఏలయనగా అతడు ప్రాముఖ్యమైన విషయమును తెలియనివాడుగా ఉండెను- వర్తమానము. వర్తమానికుడి యొక్క మొదటి బాధ్యత ఏమనగా సరియైన వర్తమానమును తెలియజేయుట, అది ఎంత వాగ్ధాటితో తెలియజేయబడినప్పటికి.

మనము ఈ వాక్యభాగమును ఆలోచించినప్పుడు, అది మనకు తెలియజేసే పాఠముపట్ల మనము జాగ్రత్త తీసుకుందాము. అహిమయస్సు లాగా పరుగెత్తవద్దు.

నా ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, మనము ఈ సంవత్సరమును ప్రారంభించిన విధముగా, వేగముతో మరియు ప్రయత్నముతో మాత్రమే పరుగెత్తకుండ ఒక ఉద్దేశము మరియు స్పష్టతతో పరుగెత్తుదము, విజయమును సాధించుటకు పరుగెత్తుదము!

**********


## వెంటనే కావలసినవి

అత్యంత వేగముతో ప్రతిధ్వనించు పిలుపు విస్తరించుచున్నది, మేము మిషన్‌మీద మనస్సు, సమర్పణ మరియు నమ్మకస్థులైన స్త్రీ, పురుషులైన అభ్యర్థులను క్రింది వాటి కొరకు అక్కఱ కలిగియున్నాము.

- మా ప్రధాన సంఘమునకు పుల్‌టైమ్ ఉప కాపరులు
- చెన్నైలోని మా శాఖ సంఘములకు పుల్ టైమ్ ఉపకాపరులు
- పుల్‌టైమ్ భద్రతా సిబ్బంది
- డి టి పి ఆపరేటర్లు మరియు టైపిస్టులు
- ఇంగ్లీషు మరియు ఇతర భాషలలో వ్రాయటము మరియు మాట్లాడటము బాగుగా వచ్చినవారు
- పరిపాలనలో ఆసక్తి కలిగిన కార్యాలయ మేనేజర్లు
- మా పరిచర్యను అభివృద్ధిలోనికి తీసుకొని వెళ్లు వాలంటీర్లు
- పుల్‌టైమ్ డ్రైవర్లు
- మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు ప్రిన్సిపాల్ మరియు టీచర్స్
- పుల్‌టైమ్ వంటచేయువారు (స్త్రీలు)
- పుల్‌టైమ్ హౌస్‌కీపింగ్ ఉద్యోగులు

**అర్హత మరియు అనుభవము ఆధారముగా జీతము**

ధరఖాస్తు చేసుకొనుము
వాట్సాప్ నంబర్: 98412 71858
E-mail:
Sam@echoofhiscall.org

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### *2. Bank : ICICI Bank*

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-      జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th FEBRUARY, 2025
If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**